విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బాధితులకు సురక్ష.... కార్యదర్శులకు శిక్ష!

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: జగనన్న సురక్ష గ్రామాల్లో కార్యదర్శులకు శిక్షగా మారిందని వాపోతున్నారు కొలత ఒక్కో శిబిరానికి గ్రామాల్లో 40 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది అనంతరం 30 వేలకు తగ్గించింది 20000 మాత్రమే విడుదల చేస్తున్నారు ఇది కూడా శిబిరం నిర్వహించిన వారం పది రోజుల తర్వాత నిధులు సచివాలయం ఖాతాలకు జమవుతున్నాయి ఇప్పటికే పెట్టుబడి పెట్టాం కాబట్టి తమను అడగవద్దు తాము అతిథిగా వస్తాము కూర్చుంటాము వెళ్ళిపోతామని చెబుతున్నారు సర్పంచులు దీంతో వీటిని నిర్వహించే బాధ్యత పూర్తిగా కార్యదర్శులుపై పడింది సమావేశంలో మాత్రం అధికారులు చెప్పిన మాటలకు కొంతమంది కార్యదర్శులు వాపోతున్నారు. కార్యదర్శులు అప్పుచేసి పెట్టుబడి పెడితే జరుగుతున్నాయి లేని పక్షంలో వాయిదా వేసుకుంటే పోతున్నారు. ఇప్పటికే పలు గ్రామాలలో రెండు మూడు సచివాలయాలు ఉన్నచోట ఒక్క సచివాలయాలు మాత్రం సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తరలిరావడంతో పీహెచ్సీలో వైద్యులు లేక రోజు వారి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలో నిధుల కొరత లేదు కమిషనర్లు భరిస్తున్నారు కానీ పంచాయతీలలో మాత్రమే ఈ సమస్య ఏర్పడింది గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పేరు చెప్తే కార్యదర్శులు భయంతో వణికిపోతున్నారు. భోజనాలు ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ వైద్యులు అధికారులు సిబ్బంది భోజనాలు రోగులకు మంచినీరు మజ్జిగ అల్పాహారం టెంట్లో కుర్చీలు మైకులు టేబుళ్లు ఇతర అవసరాల కోసం ఎంత తగ్గించి ఖర్చు చేసిన రూ.60 వేలు అవుతుందని ప్రభుత్వం రూ. 30 వేలు ఇస్తే అధికారులు పదివేల కోత కోసి 20000 మాత్రమే ఇస్తున్నారని కార్యదర్శులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. పండగ పూట కూడా అప్పులు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు సర్పంచుల నుంచి సహకారం లేదు శిబిరం నిర్వహించిన ప్రతిరోజు తర్వాత కానీ డబ్బులు రావడం లేదు ఇలా అయితే ఎలా పని చేయాలన్నది వారి వాదన అధికారులు మాత్రం షెడ్యూల్ ఇచ్చేశారు. ఆ షెడ్యూల్ ప్రకారం ఉచితంగా శిబిరాలు నిర్వహించాల్సి వస్తుంది. ఈ శిబిరంలో బీపీ షుగర్ థైరాయిడ్ ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా మందులు ఇస్తారని ప్రచారం జరగడం నేత్ర వైద్య పరీక్షలు జరిపి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఇచ్చే కార్యక్రమం ఇతర వ్యాధులు ఉన్నవారికి శాస్త్ర చికిత్సలు చేసేందుకు సిఫార్సు చేయడం వంటి మంచి పథకం కావడంతో పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తున్నారు. ఆరు సంవత్స రాల చిన్నారి మొదలు పండు ముసలి వరకు శిబిరాలకు వస్తున్నారు బీపీ షుగర్ పరీక్షలు చేసేందుకు ఎక్కువ సమయం పడుతుందని వైద్యులు సైతం వాపోతున్నారు పారా మెడికల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కష్టపడుతున్నారు. గ్రామ మండల స్థాయి ప్రజాప్రతినిధులు కనీస సహకారం అందించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఓ మంచి కార్యక్రమం అధికారులు నిధులు తగ్గించడం విడుదలైన నిధుల్లో కోత విధించడంతో కార్యదర్శులకు శాపంగా మారిందన్న ప్రచారం జరుగుతోంది.

ప్రత్యేక ఆకర్షణగా పౌష్టికాహారం

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య సంక్షేమం కోసం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో ఐసిడిఎస్ ఏర్పాటు చేస్తున్న పౌష్టికాహార స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆయా సచివాలయాల పరిధిలో జరుగుతుంది. అయితే అక్కడకు వచ్చే రోగులకు ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడిలలో పనిచేసే అంగన్వాడి వర్కర్లు అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు, ఐదేళ్ల లోపు పిల్లలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పౌష్టికాహారంతోనే ఎన్ని రకాల లో తినేందుకు అనుకూలమైన పద్ధతులలో పదార్థాలను తయారుచేసి స్టాల్స్ లో ఉంచుతున్నారు. అలాగే ప్రభుత్వం అందజేసి ఈ పౌష్టికాహారం ఈ విధంగా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్న విషయాలను కూడా స్టాల్స్ కు వచ్చిన వారికి అంగన్వాడీ వర్కర్లు వివరిస్తున్నారు. అలాగే చుట్టుపక్కల దొరికే ఆరోగ్యకరమైనటువంటి ఆకుకూరలు, మునగ, కరివేపాకు, ఇంటి పెరటిలలో పెంచుకునే పాలకూర, మెంతికూర, తోటకూర వంటివి తక్కువ ఖర్చుతో తయారు చేసుకుని ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా వివరిస్తున్నారు. అలాగే పండ్లు, కూరగాయలు తినడం వల్ల ఏ విధంగా ఆరోగ్యాన్ని కాపాడుకొనవచ్చును కూడా సందర్శకులకు విసిధీకరిస్తున్నారు. ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో, మండలంలో పనిచేస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుబ్బమ్మ, మంజుల సహకారంతో అంగన్వాడి వర్కర్లు ఈ పౌష్టికాహార స్టాల్సులను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే రక్తహీనత కలిగిన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి అందజేస్తున్న పౌష్టికాహారం కిట్ లను కూడా రోగులకు చూపిస్తున్నారు. స్టాల్స్ లో ఏర్పాటు చేసిన పదార్థాలు ఆకుకూరలు కాయగూరలు ఏవేవి తింటే ఏ విధమైనటువంటి పోషక విలువలు ఉంటాయి వాటి వల్ల రోగులకు ఎలాంటి ఆరోగ్యం కలుగుతుంది ఒంటి విషయాలను పూర్తిగా విసిదీకరిస్తున్నారు. అలాగే ఈ స్టాల్స్ ఏర్పాటు చేయడంలో అంగనవాడి వర్కర్లు కొంత మేర వెయ్యని చేసుకోవాల్సి రావడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి స్టాల్స్ ను ఏర్పాటు చేయాల్సి వస్తుందని తమకు ఈ కార్యక్రమాలకు ప్రత్యేకించి ఆర్థిక వసతి కల్పిస్తున్న ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం చేస్తే మరింత గా స్టాల్ ఏర్పాటు చేస్తామన్నారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా వినయ్ నారాయణ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా(రైతు సంఘం) జిల్లా అధ్యక్షుడుగా పెనుబల్లి చేవూరు. వినయ్ నారాయణను నియమిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి. వంశీధర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ వినయ్ నారాయణ బాల్యం నుండే %ూూ% పట్ల ఆకర్షితుడై స్వయం సేవక్ గా,ముఖ్యశిక్షక్ గా పనిచేశారని,ఏబీవీపీలో విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పోరాటం చేశాడని,(యువ మోర్చా)లో మండల అధ్యక్షుడి నుండి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వరకు వివిధ భాధ్యతలలో సుదీర్ఘ కాలం తనదైన శైలిలో అనేక సమస్యలపై పోరాటాలలో చురుకైన పాత్ర పోషించాడనీ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గా రైతుల పక్షాన నిలబడి మద్దతు ధర,నష్ట పరిహారం, రైతులకు రావలసిన బకాయిలు వంటి అనేక సమస్యలపై పోరాడాడని, ఇప్పుడు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా కూడా రైతుల అభివృద్ధి కోసం పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయగలడనే నమ్మకంతో వినయ్ నారాయణ కు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు భాధ్యత ఇవ్వడం జరిగింది అని అన్నారు.అనంతరం వినయ్ నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కిసాన్ మోర్చా జల్లా అధ్యక్షుడిగా గురుతర బాధ్యత అప్పగించిన జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి. వంశీధర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు కాలం.బుజ్జి రెడ్డికి, గద్దం. విజయ్ కుమార్‌కి, యరబోలు.రాజేష్‌కి,యశ్వంత్‌కి,ఫణిరాజుకి ధన్యవాదాలు తెలియజేశారు.

సరస్వతి దేవి రూపంలో శ్రీమహాలక్ష్మీ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో శ్రీ మహలక్ష్మీ శ్రీ సరస్వతీ దేవి అలంకారం లో భక్తులకు దర్శనం మిచ్చారు.రాపూ రు మేజర్ పంచాయతీ లోని మ ద్దుల మడుగు సమీపంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ మహా వి ష్ణువు శ్రీఅయ్య ప్ప దేవాలయంలో శ్రీ మహలక్ష్మీ అమ్మవారకి జరుగుతున్న దశరా శరన్నవ రాత్రుల ఉత్సవాలలో 7వ రోజు శనివారం శ్రీ మహాలక్ష్మి దేవికి ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలం కరణ శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించారు. ఆలయ కమిటి సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

ఘనంగా ఆజాద్‌కా అమృత మహోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యా లయం ప్రాంగణంలో మండల అభివృద్ధి అధికారి అప్పాజీ అ ద్వార్యంలో నామట్టి- నాదేశం ఆజాద్ కా అమృత మహెూత్సవ కార్యాక్రమం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కుమ్మరి గుంట ప్రసన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈకార్యక్రమంలో రాపూరు ఎంఆర్ఓ ప్రసాద్, మండలం వైఎస్ఆర్ సి పి సీని యర్ నాయకులు పెనుబర్తి స్థా నికులు కొప్పులలీలామోహన్ రెడ్డి,రాపూరు మేజర్ పంచాయ తీ కార్యదర్శి శ్రీనివాసులు, ఇరి గేషన్ జె ఇ సర్ధార్ పాల్గొన్నారు. కార్య క్రమములో ఎంపిడి ఓ అ ప్పాజీ మాట్లాడుతూ ఆజాద్ కా అమృత మహెూత్సవం కార్య క్రమంలో భాగంగా భారతదేశా నికి స్వాతంత్రం వచ్చి 75 సం వత్సరాలు చేసుకుని అందులో ముగింపు సందర్భంగా భారత దేశ స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుం టూ ఆ త్యాగ మూర్తుల త్యాగా లను కొనియాడారు. పోలీస్ శాఖలో రిటైరైన వేంకటేశ్వర్లు, మహబూ బ్ భాషా,ఆర్మీ రిటైర్డు ఉద్యోగి రాపూరు మండలంలోని పంగిలి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న కుమార్ స్వామిని ఘనంగా సత్కరించారు. అనంతరం 21 పంచాయతీలో సేకరించిన మట్టి బిందెలో భద్ర పరిచి రాపూరు మైన్ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, పొదుపు వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది,ప్రజాప్ర తినిధులు, సచివాల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

అంకాళమ్మ మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలం లోని వెపినాపి గ్రామా నికి సమీపంలో అడవిలో వెలసి యున్నా శ్రీ అంకాళమ్మ దేవస్థా నం పాపక న్ను కుటుంబ సభ్యు లు ధర్మం కర్తలుగా, కార్యనిర్వ హకులుగా అంకాళమ్మ గుడిలో శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.శరన్నవ రాత్రిలో భాగంగా ఏడు వ రోజు శనివారం అంకాళమ్మ తల్లి శ్రీ మహలక్ష్మీ అలంకారంలో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం అమ్మవారి మూలవిరాట్ కుఅభిషేకం, పూలాంగి సేవ నిర్వహించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రంఅమ్మ వారికి సామూహిక కుంకుమార్చన, పూజలు నిర్వ హించారు. ఆలయవ్యవ స్థాపక ధర్మకర్తలైన పాపకన్ను కుటుంబసభ్యులు రాపూరు సొసైటీ బ్యాంకు ఛైర్మన్ పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి-రాధమ్మ (వెపినాపి సర్పంచ్) దంపతులు, వైసిపి సీనియర్ నేత మాజీ ఏఎంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, దంపతులు, వైసిపి మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి, వరద బండిసుబ్బా రెడ్డి, వరద బండి ప్రభాకర్ రెడ్డి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాలు పండిరి భోజనం, జానపద కోలాటం నిర్వహించారు.

గ్రంథాలయం అమరవీరుల త్యాగాలపై పిల్లలకు అవగాహన

విశాలాంధ్ర -రాపూరు : రాపురు గ్రంథాలయంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతుల్లో చివరి రోజుగా పోలీస్ అమరవీరుల త్యాగాల గూర్చి, వారు చేసిన సేవల గురించి విద్యార్థులకు గ్రంథాలయాధి కారిణి జె.ధనమ్మ అవగాహనకల్పించారు. అనంతరం, వివిద పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు కె.వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

హిందూ ధర్మం పరిరక్షణే ధ్యేయం :నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు : ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ సూచన మేరకు సనాతన హిం దూ ధర్మ పరిరక్షణ కోసం, హిం దూ ధర్మాన్ని భక్తులలో మరింతగా వ్యాపించడం కోసం, ఆలయ సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేయడం కోసం ధర్మ ప్రచారంలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానం మాసోత్సవాలను వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమాన్ని ప్రజల తెలి యజేయుటకు శనివారం పెంచలకోన క్షేత్రం ఆలయ అసిస్టేంట్ కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు పెంచల పెంచల స్వామి కరప త్రాలను అవిష్కరించారు. రాపూరు లోని తెలుగు గంగ అతిధి గృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కమిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త, నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి చేతులు మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు.వీరితో పాటు మండల ప్రముఖు లు ఎఎంసి మాజీ చెర్మన్ పాప కన్ను దయా కర్ రెడ్డి,వైఎస్ఆర్ సిపి రాష్ట్ర రైతు సంఘ కార్య దర్శ బత్తిన పట్టాభి రామిరెడ్డి, తిరుపతి పార్లమెంట్ జిల్లా కార్యవర్గ సభ్యులు కయ్యూరి చెం చు రామిరెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి,మండల వైస్ ఎంపిపి పొలంరెడ్డి పెంచల రెడ్డి,కొప్పుల లీలామోహన్ రెడ్డి,దుగ్గిరెడ్డి నరసింహ రెడ్డి, వరదబండి ప్రభాకర్ రెడ్డి,నెల్లూరు శివకుమార్ రెడ్డి,బొడ్డు మధుసూధన రెడ్డి జోరెపల్లి రాఘవ రెడ్డి,చెర్లోపల్లి శ్రీధర్ రెడ్డి,ఎస్ సి,ఎస్ టి,బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ అరీఫా, రాపూరు మాజీ సర్పం చ్ పిట్టబొయిన వేంకటసుబ్బ య్య పాల్గోన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ నరసింహస్వామి దేవస్థానం ధర్మ ప్ర చార వారోత్స వాలను వెంకటగిరి నియోజకవర్గంలో ఎక్కడెక్కడ నిర్వహిస్తారో వివరించారు. పెనుశిల నరసింహ స్వామివారి దేవస్థా నం,హిందూ ధర్మం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాపూ రు వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్రక్షులు మాదమాల పిచ్చిరెడ్డి,ఎం పిటిసి తెగచర్ల బుజ్జి రెడ్డి, కోళ్ళకొండయ్య, వైసిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

భారీగా జనసేనలో చేరిన మహిళలు

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గ జనసేన పార్టీ వీర మహిళల సమావేశం స్థానిక ఏవీఎస్ కళ్యాణమండపంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి, కావలి ఇన్చార్జి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ విచ్చేశారు. అతిథుల సమక్షంలో వీర మహిళ వెంగల్ శెట్టి కళ్యాణి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో దాదాపుగా 150 మంది మహిళలు చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ఇంత మంది మహిళా కార్యకర్తలు పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక సమస్యలపై పోరాడేందుకు జనసేన సిద్ధంగా ఉందని, మీ మద్దతు తో జనసేన, టిడిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కావలి జనసేన ఇంచార్జ్ అళహరి సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలంగా ఉందని, నియోజకవర్గంలో ఎన్ని సమస్యలున్నా కూడా పట్టనట్టున్న ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని, ప్రజలు తీవ్ర వ్యతిరేకత తో ఉన్నారన్నారు. ఖచ్చితంగా ప్రజా ప్రభుత్వం స్థాపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ మహిళా సాధికారత జనసేన తోనే సాధ్యం అని, మధ్యతరగతి మహిళలకు ఈ వైసిపి వలన కష్టనష్టాలు తెలిసాయన్నారు. రాజకీయాల్లోకి మహిళలు రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరికంటే ముందుగా ఈ విషయాన్ని ప్రస్తావించింది పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఎంత రెవెన్యూ వచ్చినా దానిని కుటుంబం మొత్తానికి సరిపోయేటట్టు చేయగల సత్తా ఉన్న మహిళలు, రాజకీయాల్లోకి వస్తే మరింత మేలు చేకూరుతుందని తెలిపారు. వారం రోజుల వ్యవధిలోనే జనసేన పార్టీపైన మక్కువతో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళ్యాణికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళ్యాణి మాట్లాడుతూ దాదాపు కావలి నియోజకవర్గంలో 500 పైబడి తమ బంధువులు కుటుంబాలు జనసేనకు మద్దతుగా ఉన్నారని, స్థానిక సమస్యలపై జనసేన పార్టీ తరఫున నిలబడి పవన్ కళ్యాణ్ నిర్ణయం ఏదైనా కానీ, ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసేదానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధికార ప్రతినిది కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రవి, జనసేన ఆత్మకూరు ఇంచార్జి నలిశెట్టి శ్రీధర్, కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, హరి రెడ్డి, కేఎసెన్ఎస్ జిల్లా అధ్యక్షులు సుధా మాధవ్, శ్రీధర్, వెంకీ, సుధీర్, శ్రీనాథ్, రుషికేష్, ప్రవీణ్, వీర మహిళ భవాని, గౌసున్నీసా, శిరీష, మనియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం.. పాల్గొన్న మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : స్థానిక బృందావనం హౌసింగ్ కాలనీలోని జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. స్వామి తీర్థప్రసాదాలను స్వీకరించారు. శనివారం ఘనంగా రథోత్సవం జరిగింది. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, ఆయన పై మోపిన నిందలు తొలగిపోయి త్వరలో జైలు నుండి విడుదల కావాలని వేడుకున్నారు. తదుపరి స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, తేజ, గాదంశెట్టి వేణుగోపాల్, బృదావనం కాలనీ వాసులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

తాగునీరు ఇవ్వమంటే మారణాయుధాలతో దాడి

- మాపైనే అట్రాసిటీ కేసులు కట్టడం ఎంతవరకు సమంజసం

- న్యాయం చేయాలని వేడుకున్న సిద్ధారెడ్డిపాలెం గ్రామస్తులు

విశాలాంధ్ర - కావలి: గ్రామానికి త్రాగునీరు ఇవ్వమని అడిగినందుకు కక్ష గట్టి మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరచారని, తిరిగి మాపైనే అట్రాసిటీ కేసులు కట్టడం జరిగిందని, ఇది ఎంతవరకు సమంజసం అని దగదర్తి మండలం చెన్నూరు పంచాయతీ సిద్ధారెడ్డి పాలెం గ్రామానికి చెందిన కోట కృష్ణారెడ్డి, కోట రాఘవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సిద్ధారెడ్డిపాలెంలో తాగునీటి సమస్య ఏర్పడి వారం నుంచి నీటిని వదలకుండా ఇబ్బంది పెడుతున్నారని, సమస్యను పరిష్కరించమని సచివాలయ కార్యదర్శి కి ఫిర్యాదు చేశామని, మాపై కక్ష కట్టి 15మంది మూకుమ్మడిగా మారణాయుధాలతో దాడి చేసి, మా పైనే అట్రాసిటీ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని వాపోయారు. రక్త గాయలతో మేము ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే ఎటువంటి విచారణ లేకుండా అట్రాసిటీ కేసు నమోదు చేయడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. విచారణ జరపకుండానే తమపై కేసు నమోదు చేయడం సరికాదన్నారు. సమస్యను పరిష్కరించమని కార్యదర్శి ఫిర్యాదు చేస్తే మాపై ఫిర్యాదు చేసే అంత ధైర్యం నీకు ఉందా అంటూ సర్పంచ్ వర్గీయులు ఆగ్రహించి మీరెంత, మీ బతుకేంత? అంటూ నోటికి వచ్చినట్టు దుర్భాషలాడి, ముక్కుమ్మడిగా మారణ ఆయుధాలతో దాడి చేసి గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిలో సర్పంచ్ భర్త బూకే వెంకట రమణ నాయక్, నాగేశ్వరరావు నాయక్, హరినాయక్, ప్రసాద్ నాయక్, సర్పంచ్ సునీత, సుశీలమ్మలు ఉన్నారని తెలిపారు. ఈ దాడికి వ్యూహం రచించిన వడ్డేటి సురేష్ నాయక్ మాటలు విని పోలీసు వ్యవస్థ తమపై అన్యాయంగా అట్రాసిటీ కేసు నమోదు చేయటం, తాము చెప్పేది వినకుండా విచారించకుండా మాపై అట్రాసిటీ కేసు నమోదు చేయటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు మాకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి అట్రాసిటీ కేసును తొలగించి మాకు న్యాయంచేయాలనీ బాధితులు విజ్ఞప్తి చేశారు.

కార్మిక కుటుంబాన్ని పరామర్శించిన మేయర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికునిగా స్థానిక 34వ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు శనివారం ఉదయం పసుమర్తి కృష్ణ (48) మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని మేయర్ స్రవంతి జయవర్ధన్ పరామర్శించారు. స్థానిక క్రాంతినగర్‌లోని మృతుని నివాసంలో మృతదేహాన్ని మేయర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తక్షణ ఆర్థిక సాయం కింద మృతుని కుటుంబానికి పదివేల రూపాయల నగదును అందజేశారు. నగరపాలక సంస్థ నుంచి మృతుని కుటుంబానికి రావాల్సిన పరిహారం మొత్తాలను త్వరితగతిన అందించాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

హైవే రోడ్డుపై రెండు కార్లు ఢీ..10 మందికి గాయాలు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు నుండి పెంచల కోన హైవే రోడ్డు ఎన్ హెచ్ 565 రోడ్డు పై ఇను వా మారుతీ సుజుకి రేణిగుంట నుండి సిఎన్ పేరుకు వెళుతోంది. అల్టోవా కారు పెంచలకోనకు పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి దర్శించు కొని తిరుగుప్రయాణంలో రాజం పేటకు పోతూ రాపూరు దాబల చెరువు వద్ద వచ్చింది. శనివారం ఉదయం రెండు కార్లు ఎదురెదురుగా ఢీ కున్నాయి.కారులో ప్రయాణిస్తున్న 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మలిశెట్టి ప్రభాకర్, రాపూరు ఎస్ఐ మాల్యాద్రి,డ్యామ్ ఎస్ఐ అనుషా,ఎఎస్ఐ వేంకటేశ్వరావు సంఘటనస్థలానికి చేరుకొని క్షతగాత్రులను రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసదర్యాప్తు చెస్తున్నారు.

బుచ్చిలో ఘనంగా నా భూమి... నా దేశం



విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శనివారం మేరీ మట్టి మేరీ దేస్ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో పెంచల శ్యామ్ ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెపల్లి శ్రీనివాసులు, ఏపీ లలిత రెడ్డి ఏవో మంజులమ్మ హౌసింగ్ ఏఈ పెంచలయ్య పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షిస్తాయి అమ్మవారు ఆలయంలో వైభవోపేతంగా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు బండా సుర వద అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఆలయచ్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, ఈవో గిరికృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు, ఉచిత ప్రసాదంలో అందజేశా మన్నారు. సాయంత్రం అమ్మవార్లకు ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించినట్లు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఉదయ్ భాస్కర్‌కు నివాళులర్పించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లె ఉదయ్ భాస్కర్ ఆదరణ కూడిక పట్టణంలోని మన్నెం గోపాలకృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో శనివారం జరిగింది. ప్రముఖ పారిశ్రామిక వేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం నాయకులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఉదయ్ భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉదయ్ భాస్కర్ మృతి చాలా బాధ కలిగించిందన్నారు. కావలి మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు కావలి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని కొనియాడారు. ఆయన సేవలు కావలి పట్టణం ఎప్పుడు గుర్తు పెట్టుకుంటుందని పేర్కొన్నారు.

బాబు క్షేమం కోసం మాలకొండలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వరికుంటపాడు : చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో, అక్రమంగా బనాయించిన కేసులని ఛేదించుకొని క్షేమంగా తొందరగా బయటకు రావాలని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి ఉదయగిరి నియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శి మాగంటి శాంతి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 44 రోజులుగా నిర్దోషిని జైల్లో ఉంచిన వైసిపి రాక్షస పరిపాలనను ప్రజలు ఏకపక్షంగా వ్యతిరేకిస్తున్నారన్నారు.

కావలి సోషల్ రిఫార్మర్స్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ఉదయగిరి రోడ్ ప్రగతినగర్ బిఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం సోషల్ రిఫార్మర్స్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కమిటీలో కావలి పట్టణంలోని నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ (యన్ జి ఓ) నిర్వాహకులు ఈ కమిటీని ఒకే వేదికపై ఎన్నుకోవటం జరిగింది. కావలి సోషల్ రిఫార్మర్స్ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ చేవూరు చిన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీ మొఘల్ సలీమ్ బేగ్, సెక్రెటరీ తోట వెంకటేశ్వర్లు, కోశాధికారి దిలీప్ కుమార్ రాయపాటి, ఉపాధ్యక్షులు మాకినేని అరుణ, సయ్యద్ జలాని భాష,షేక్ ఖాదర్ భీ, దామ మధుసూధన్ రావు, సహాయ కార్యదర్శిలు పేరూరి వెంకట సాయి తేజ,షేక్ జమీర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు షేక్ రఫీ అహ్మద్, నందిపాటి రమేష్, సోమిశెట్టి బ్రహ్మయ్య, ప్రోగ్రాం కో-ఆర్డనేటర్ వై.కిరణ్, దావులూరి నరసమ్మ, మీడియా ఇంచార్జ్ వినయ్ కుమార్ ను ఎన్నుకున్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సూచనలివ్వండి

విశాలాంధ్ర- లింగసముద్రం : కేంద్ర ప్రభుత్వం విద్యార్థి పే చర్చ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ అమలు చేసిన కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుండి విలువైన అభిప్రాయాలు రావడం సంతోషంగా ఉందని సమాజంలోని మేధావులు ప్రముఖులు విద్యావంతులు తమ విలువైన అభిప్రాయాలను అందించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం చూపాలని బసవి రెడ్డి పాలెం పాఠశాల ఉపాధ్యాయులు మార్తాటి జనార్ధన్ ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు ఎంతో కీలకమైన వ్యక్తి అని అన్నారు విద్యార్థి తమ బంగారు జీవితం కోసం కలలు కంటారని ఆ కలలను వాస్తవరూపంలో విద్యార్థిని తీర్చిదిద్ది విద్యార్థికి జీవితాన్ని అందించే మహనీయుడు ఉపాధ్యాయుడని అన్నారు. 2004వ సంవత్సరానికి భారతదేశ ఒక ఉజ్వల అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ఆనాటికీ దేశ యువత దేశాన్ని అభివృద్ధి వైపు పయనంప చేసే మార్గదర్శకులు నేటి విద్యార్థి లోకాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందన్నారు.

ప్రతి గడపలో ఆరోగ్యం వెల్లివిరియాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు అర్బన్ పరిధిలోని జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీరామ కాలనీ సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలకు షాధీఖానా వద్ద ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకు వైద్యం అందుబాటులోకి వచ్చింది దీని వలన ప్రతి కుటుంబ గడపలో ఆరోగ్యం వెల్లివిరవాలీ అనే సంకల్పంతో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ పథకం అమలు చేస్తున్నారు అని అన్నారు. దాదాపు పన్నెండు రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కందుకూరు అర్బన్ పరిధిలోని మొదటి విడత పూర్తి అయ్యిందన్నారు. ఈకార్యక్రమం లో మున్సిపల్ డి ఈ రమేష్ హెల్త్ ఆఫీసర్ బషీర్ సచివాలయం కన్వీనర్లు దేవరకొండ ఆదిలక్ష్మి యన్.రమేష్ హాఫీజ్ మరియు గృహ సారథులు వాలంటీర్లు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండు వాహనాలతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు రేంజ్ పరిధిలోని అక్రమంగా ఎర్ర చందనం రవాణాకు సిద్ధమవు తుండగా 17 ఎర్రచందనం దుంగలను,మహేంద్రా వాహనాని, రెండు ద్విచక్ర వాహనాలు,ఒక వ్యక్తిని పెట్టుకోవడం జరిగిందని రాపూరు ఫారేస్టు రేంజ్ అధికారి రా రవీంద్ర బాబు తెలియజెసారు.ఈ సందర్భంగా రవీంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం జిల్లా అటవీ శాఖ అ ధికారి అవుల చంద్రశేఖర్ కు ఎర్రచందనం పోరుమామిళ్ళ నుండి అక్రమ రవాణా జరు గుతుందన్న సమాచారం మే రకు జిల్లాలో వున్న 5రెంజ్ పరి ధిలో 4 రేంజ్ లు ఆత్మకూరు ఉదయగిరి,రాపూరు,నెల్లూరు అటవీ క్షేత్రాధి కారులను అప్ర మత్తంచెసి నిఘా పెట్టామన్నారు. శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో గోనుపల్లి సెక్షన్ తెగచర్ల అడవి లోపల కోడూరు సరిహద్దు మన రేంజ్ పరిధిలో మహేంద్ర వాహనంలో లోడుకు సిద్దం చేస్తూండగా గోనుపల్లి సిబ్బంది కలువాయి సిబ్బంది, ఫ్లేయింగ్ స్టాండ్ వాళ్ళు దిగ్బంధం చేశారు. వీరిపై రాళ్ళుతో దాడి చేసి పారి పోయారని ఎస్కార్ట్ గా రెండు ద్వి చక్రవాహనాలలో ఒక వ్యక్తిని పట్టుకున్నారు. ఇంకొక వ్యక్తి వాహనాన్ని వదిలి పారి పోయారు. వాహనాలను ఎర్రచందనం దుంగలను అందురు పల్లి గోడౌన్ కి తరలించారు. 17 దుంగల బరువు 515 కేజీలు సుమారు రూ 5 లక్షలు విలువ వుంటుందని రేంజర్ రవీంద్రబాబు తెలియజేసారు.

గాయపడ్డ టీడీపి నేతకు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పరామర్శ

20

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకుడు కందుకూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకొని పట్టణంలో వాసవి కాలనీలోని వాళ్ల ఇంటికి వెళ్లి వెంకటేశ్వర్లను పరామర్శించారు. రెవెన్యూ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు అని తెలుసుకొని వెంకటేశ్వర్లను ఇంటికి వెళ్లి పరామర్శించిన కందుకూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు ఈ కార్యక్రమంలో పోతుల రామారావు వెంట తెలుగుదేశం పార్టీ పట్టణ కోశాధికారి కొత్తూరి సుధాకర్, కాకుటూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంటూరి వెంకటేశ్వర్లు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, కోట కిషోరబాబు, టీ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, సోమినేని కొండలరావు, కంద్రా యువరత్న చౌదరి, మస్తాన్ నాయకులు ఉన్నారు.

ఓంకారం ఇంటికి రోడ్డు సౌకర్యం కల్పించాలి- సిపిఐ

విశాలాంధ్ర -లింగసముద్రం :లింగసముద్రం మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన యాలవుల ఓంకారం ఇంటిలోకి వెళ్ళటానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వా అధికారులను సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన శనివారం జంగాలపల్లి గ్రామంలో యలవుల ఓంకారం ఇంటిని పరిశీలించి అతను ఇంటిలోకి వెళ్ళటానికి తన స్థలం ఆనుకొని ఉన్నటువంటి పంట కాలువ ఆనుకొని గ్రావెల్ రోడ్డు ఉందని ఆ రోడ్డు ద్వారా తన ఇంటిలోకి వెళ్ళటానికి గత కొంతకాలంగా ఆయన ప్రయత్నిస్తూ ఉంటే ఆ గ్రామానికి చెందిన కొంతమంది ఈ స్థలం మాది అని ఇక్కడ రోడ్డు లేదని నీవు మీ ఇంటిలోకి ప్రవేశించడానికి మేము అనుమతి ఇవ్వమని వారు అక్కడ చిల్లకంప వేయడం జరిగిందన్నారు. ఓంకారం ప్రభుత్వ అధికారుల దృష్టి తీసుకుపోగ అక్కడ 2004-5 సంవత్సరంలో జిల్లా పరిషత్ ప్రత్యేక నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మించారని తెలియజేశారు. అయితే ఓంకారం కోర్టుకు వెళ్లి తను ఆ రోడ్డు ద్వారా తన ఇంటిలోకి వెళ్ళటానికి కోర్టు ఆర్డర్ తెచ్చుకున్న ప్రభుత్వ అధికారులు, పోలీసులు అతనికి న్యాయం చేయ కుండా కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ఓంకారంకు తన ఇంటిలోకి వెళ్ళటానికి గ్రావెల్ రోడ్డు ద్వారా అవకాశం కల్పించాలని లేనిపక్షంలో సిపిఐ ద్వారా అధికారులపై తగు చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమం రూపొందిస్తామని ఆయన అన్నారు.

819 మద్యం బాటిళ్లు ధ్వంసం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ కృష్ణ కిషోర్ రెడ్డి నెల్లూరు వారి పర్యవేక్షణలో స్థానిక వి.ఆర్.ఓ లు ఎన్. శాంతి, ఎం. శివనారాయణ వి.ఆర్.ఏలు సి హెచ్. వెంకట్రావు, జి. వెంకటేశ్వర్లు సమక్షంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కేసులు లొ పట్టుబడిన మద్యం ను కందుకూరు పట్టణ పొలిమేరలో ధ్వంసం చేయడం జరిగింది. ఎక్స సైజ్ యాక్ట్ మరియు ప్రొహిబిషన్ యాక్ట్ సంబందించిన కేసుల లొ మొత్తం 34 డ్యూటీ పెయిడ్ మద్యం కేసులు లోని మద్యం సీసా లు ను మరియు 6 నాన్ డ్యూటీ పెయిడ్ కేసులలో ని మద్యం సీసా లు ను మొత్తం గా 819 మద్యం సీసాలను ధ్వంసం చేయడం జరిగింది. ధ్వసం చేసిన మొత్తం మద్యం విలువ సుమారు ఐదు లక్షలు రూపాయలు విలువ ఉంటుంది.ఈ సందర్భంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీ. కె. కృష్ణ కిషోర్ రెడ్డి గారు మాట్లాడుతూ అందరు గంజాయి తదితర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, , సేవించడం, రవాణా చేయడం, చట్ట రీత్యా నేరము అని, ముఖ్యంగా యువత అప్రమత్తం గా ఉండి మాదక ద్రవ్యాలు కు దూరంగా ఉండాలి అని మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలోకి వొచ్చే నేరములను గురించి తమకు సమాచారం ఇవ్వాల ని తెలిపారు. ఈ కార్యక్రమం లొ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ డి. మౌలాలి మరియు సిబ్బంది ఎస్. కె. మహబూబ్ బాషా. బి. వి. సుబ్బయ్య, ఎస్. కె. పోలీస్ బాషా, ఎస్. కె. సలీం బాషా, డి.ఎం. సి.రంగన్న, పి. అన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పోలీసు అమరవీరుల స్మృతి దినం-2023 సందర్భంగా స్మృతి పెరేడ్ ను నెల్లూరు పోలీసుప్రధానకార్యాలయము వద్ద గల పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించి, అమరవీరులకు మంత్రి కాకాని,కలెక్టర్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నివాళులర్పించారు. కర్తవ్య నిర్వహణలో ప్రమాదాలకు తలవంచలేదు, ప్రాణాలను కూడా లెక్క చేయలేదు.నింగి సైతం నీకు వంగి సలాం చేస్తుంది.తనలో నిన్ను దాచుకున్నందుకు నేలతల్లి గర్విస్తోంది...విధి నిర్వాహణలో మీ బలిదానాలు వెలకట్టలేనివి... మీ ప్రాణాలు విడిచి శాంతిభద్రతల కోసం సమిదులై... ప్రజల గుండెల్లో ప్రమిదలయ్యారు...మీ త్యాగాలు వెలకట్టలేనివి. ఓ వీర జవాన్లారా అంటూ పోలీస్ పెరేడ్స్ మైదానంలో ఏర్పాటుచేసిన మృతువీరుల స్తూపం వద్ద పలువురు నివాళి అర్పించారు. మీకు మా నీరాజనాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రికాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా ప్రసంగించారు.జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్, నగర మేయర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తమ యొక్క విధులలో పరిపూర్ణతను సాధిస్తూ, తమను తాము దేశములోనే అత్యుత్తమ శాఖగా గుర్తింపు పొందుతూ, ఎప్పటికప్పుడు నేర నియంత్రణలో, నేర పరిశోధన, నేర గుర్తింపులో నూతన రీతులు అవలంభిస్తూ, ప్రజా సేవలో ముందడుగు వేస్తోందన్నారు. ఏ ఆపదకైనా మొదట గుర్తుకు వచ్చేది, ఆశ్రయించేది పోలీసులనేసమాజంలో తప్పక గౌరవించవలసినవ్యక్తి పోలీసే. ప్రజా రక్షణకు పోలీసుల సేవలు అజరామరం.. .స్ఫూర్తిదాయకం.. అమరులైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శ్రద్ధాంజలిఅని కలెక్టర్ ఎం హరి నారాయణ అన్నారు.ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే.దేశ అభివృద్ధి కోసం, దేశ సమగ్రత కోసం, అనేక వర్గాలు, రాజకీయ వ్యవస్థ, న్యాయ వ్యవస్థలు పనిచేస్తున్నప్పటికీ ఈ సువిశాల భారతదేశంలో మొత్తానికి ఇద్దరి త్యాగాలను మాత్రం గుర్తుంచుకోవలసిన అవసరం ఉందన్నారు.. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 188 మంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోగా వారిలో ఆంధ్రప్రదేశ్ నుండి ఒకరు ఉన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పేర్లు లను జిల్లా అడిషనల్ యస్.పి చదివి వినిపించగా అందరూ శ్రద్ధాంజలి ఘటించారు.స్మృతి పెరేడ్ ఆర్ఐ (అడ్మిన్) ఆధ్వర్యంలో నెల్లూరు పోలీసులు మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొని, పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు ఉంచి రెండు నిమిషాల మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు.తదుపరి అమరులైన పోలీసు కుటుంబాలకు హుమానిటీ కార్పస్ ఫండ్ చెక్కులతో పాటు ప్రత్యేకంగా మెమెంటోలను అందజేసారు.అనంతరం జిల్లా యస్.పి. చేతుల మీదగ అమరవీరుల సంస్మరణ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది నెల్లూరు పట్టణంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, అమర పోలీసు వీరులకు జోహార్లు అంటూ స్లొగన్స్ ఇస్తూ నినాదాలు చేసినారు. ఈ ర్యాలీలో యస్పితో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.. నారా లోకేష్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు సిటీ నుంచి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి ,శ్రీనివాసులు రెడ్డి, అబ్జర్వర్ షేక్ కరిముల్లా, ముఖ్య నేతలునెల్లూరు సిటీ నియోజకవర్గము టిడిపికి కంచుకోటని మాజీ మంత్రి పొంగూరు నారాయణ గెలిపించాల్సిన బాధ్యతను తీసుకోవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సిటీ ముఖ్య నేతలు సూచించారు. మంగళగిరిలోని పార్టీ ఆఫీసులో జరిగిన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలోసిటీ నియోజకవర్గ నుంచి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అబ్జర్వర్ కరిముల్లా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపికి మైలేజ్ పెరిగిందని చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసి వైసిపి పెద్ద తప్పు చేసిందని ఆయన అన్నారు.. చంద్రబాబును అరెస్టు చేసి తప్పు చేసామని భావన వైసీపీలో కూడా కనిపిస్తోందన్నారు.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో టిడిపి భారీ మెజార్టీతో అధికారులోకి రావడం ఖాయమని సమావేశంలో లోకేష్ దిమా వ్యక్తం చేశారు.. నెల్లూరు సిటీలో పార్టీ బలంగా ఉందని.. గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోటంరెడ్డికి లోకేష్ సూచించారు. మాజీ మంత్రి నారాయణ గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు.. సమావేశ అనంతరం లోకేష్ తో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. సిటీ నియోజకవర్గంలో నారాయణగెలిపిస్తామని హామీ ఇచ్చారు ఈసమీక్ష సమావేశంలో కువ్వారపు బాలాజీ, షైక్. జహీర్ తదితరులు పాల్గొన్నారు.

అద్భుత ఆలోచనే జగనన్న సురక్ష - మంత్రి డాక్టర్ కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మదిలో మెదిలిన అద్భుతమైన ఆలోచనే జగనన్న సురక్ష అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తోటపల్లి గూడూరు మండలం చింతోపు లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మంత్రి పరిశీలించారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్ ను పరిశీలించిన మంత్రి, ఆరుగురు వైద్యులచేరోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ విధానం, ఆరోగ్యశ్రీ, 104,108 వైద్య సేవలతో వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి, పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. .తొలుత ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్త ఏర్పాటు చేసిన స్టాల్ ను మంత్రి పరిశీలించి, గర్భిణులకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, మెడికల్ ఆఫీసర్ భానుప్రియ,ఎసిడిపిఓ రాజ్యలక్ష్మి,స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యులు,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాక్లెయిమ్స్,ఫార్మ్స్ పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలి - కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఓటర్ల జాబితా సమ్మరీ రివిజన్లో వచ్చిన క్లెయిమ్స్,ఫార్మ్స్ పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలనీ జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఈఆర్ఓ,ఎఇఆర్ఓ లకు సూచించారు.శనివారం తిక్కన ప్రాంగణంలో ఈఆర్వోలు,ఏఈఆర్ఓ లు, ఎలక్షన్ డి టి లతో కలెక్టర్ ఓటర్లు జాబితా సమ్మరీ రివిజన్ పైసమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన డ్రాఫ్ట్ ఎలక్ట్రికల్ రోల్ ప్రచురించాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫామ్స్ని పరిష్కరించడంలో జాగ్రత్త వహించాలని, పోలింగ్ స్టేషన్లో వారీగా క్లెయిమ్స్ పరిశీలించాలన్నారు. పెండింగ్ ఫార్మ్స్ అన్నీ పరిష్కరించాలన్నారు.క్లెయిమ్స్ పరిష్కారంలో సందేహాలు వచ్చినట్లయితే ఎన్నికల సంఘం రూపొందించిన ఈఆర్వో హ్యాండ్ బుక్స్ చదవాలని సూచించారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించడానికి ఏడాది నవంబర్ 4- 5 తేదీలలో, డిసెంబర్ నెల2-3 తేదీలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. వచ్చే ఏడాది జనవరి 5 న తుది ఓటర్ల జాబితా ప్రచురితం చేయాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ కుర్మానాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్ఓ వెంకట్ నారాయణమ్మ,కందుకూరు సబ్ కలెక్టర్,శోభిక,జిల్లాలోనిఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారులు పాల్గొన్నారు.

ఉమ్మడి నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారులతో సమీక్ష

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా డిఈఓ, డివైఈఓ, ఎంఈఓల సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి.. విద్యా శాఖలో ప్రభుత్వం తీసుకు వస్తున్న సంస్కరణల అమలు పర్యవేక్షణకు సంబంధించి నిర్దిష్టమైన సూచనలు చేసినఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖఅధికారి ఆధ్వ ర్యంలో డివైఈఓ, ఎంఈఓల మీక్ష సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను విద్యాశాఖ అధికారులు వివరించారు. అనంతరం ఎంఈఓ లు తమ సమస్యలను తెలియజేశారు. యంఈఓలు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు,మిడ్ డే మీల్స్, కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కావాల్సిన సూచనలు చేశారు.ఇంటర్నెట్ కనెక్షన్ లేని చోట మొబైల్ హాట్ స్పాట్, లేదా పెన్ డ్రైవ్ ద్వారా గాని పాఠ్యాంశాల బోధన కొనసాగించాలని సూచించారు.

బైజూస్ ట్యాబ్స్ . బైజూస్ టాబ్స్ నిర్వహణసుగ్రామ, వార్డుచివాలయాల్లో నిడిజిటల్అసిస్టెంట్స్అప్పగించాలని సూచించారు.టోఫెల్ప్రాథమిక స్థాయిలో టోఫెల్ శిక్షణ ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు.. దానికి సంబంధించిన టైం టేబుల్ ను ఇంగ్లీష్ టీచర్స్ కే కాకుండా అందుబాటులో ఉన్న అందరికీ వేయాలిలికెరీర్ గైడెన్స్ ప్రతిశుక్రవారం 9,10 తరగతుల విద్యార్థులకు జరిగే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను మరింత సమర్థవంతంగా అమలుచేసివిద్యార్థులను ప్రతిభవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

అక్రిడేషన్ కలిగిన అందరికీ ఇళ్ల స్థలాలు

9 అంకణాల చొప్పున ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ సానుకూలం

2008లో ఇచ్చిన వారికి ప్రస్తుతం ఇళ్ల స్థలాలు లేనట్లే.

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : 2023 అక్రిడేషన్ కలిగి నెల్లూరు నగరంలో పనిచేస్తున్న వారందరికీ ఇళ్ల స్థలాలు దక్కనున్నాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హరి నారాయణ సానుకూలంగా స్పందించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం సందర్భంగా అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరు వెంకటేశ్వర్లు మస్తాన్ రెడ్డి తో పాటు పున్నమి కోటేశ్వరరావు తదితరులు ఇళ్ల స్థలాల సమస్యకు సంబంధించి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన తక్షణం స్పందించి తన పరిధిలో తొమ్మిది అంకణాల వరకు చేసే అవకాశం ఉందని 2023 అక్రిడేషన్ కలిగిన ప్రతి ఒక్కరికి నెల్లూరు నగరంలో ప్రభుత్వం తరఫున వేసిన లేఔట్లలో ఒకేచోట అందరికీ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆ దిశగా వెంటనే ప్రతి ఒక్కరు దరఖాస్తులు పంపాలన్నారు. జాప్యం లేకుండా ఈ దరఖాస్తులను అందజేస్తే వెంటనే నిర్ణయం తీసుకుంటామన్నారు.

రాజువారిచింతల పాలెంలో మేరా మట్టి, మేరా దేశ్

విశాలాంధ్ర - కావలి: రూరల్ మండలం రాజువారిచింతల పాలెంలో మేరా మట్టి, మేరా దేశ్ బ్లాక్ లెవల్ కార్యక్రమం శనివారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విచ్చేశారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం మొక్కను నాటారు. ముగ్గురు మాజీ సైనికోద్యోగులను సన్మానించారు. పొలిసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే సభలో రాజకీయాలు మాట్లాడటంతో ఆయన ఏమి చెబుతున్నారో అర్ధం కాక, నీటికి ఇబ్బంది పడుతూ చిన్నారులు అవస్థలు పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎ.వి.కృష్ణ మోహన్, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జడ్పిటిసి జంపాని రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు దిశా నిర్దేశం : మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి: వైఎస్ జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావాలనే విషయంపై ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. శనివారం జమ్మలపాలేం లోని ఓ ఫంక్షన్ హాల్ లో వైసీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి అధ్యక్షతన మండల స్థాయిలో ఉన్న వాలంటీర్,గృహసారదుల సమావేశం నిర్వహించారు. జగనన్న మానస పుత్రిక వాలంటరీ వ్యవస్థ అన్నారు. అలాంటి వ్యవస్థలో వాలంటీర్లుగా పనిచేయడం ఒక అదృష్టమని అన్నారు. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన వాలంటీర్లు వారదులుగా ప్రజలకు అందజేస్తున్నారన్నారు. సొంత ఊరిలోనే ఉంటూ, వారి పనులు చూసుకుంటూ, ప్రజలకు సేవ చేస్తూ, వాలంటీర్లు ఉపాధి పొందుతున్నారన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, వైయస్ జగన్‌ను గెలిపించుకునేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలోని నాయకులంతా ఒకటేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఇస్కా మదన్మోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకు కోడవలూరు ధనుంజయ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జడ్పిటిసి శివ లీలమ్మ, జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచులు బుర్రి శ్రీవేణి, రావి ప్రసాద్, గందు వెంకారెడ్డి, బోడి మల్ల కృష్ణారెడ్డి, నాయకులు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, సరే శేషారెడ్డి కోర్సపాటి రామిరెడ్డి గుమ్మిడి రమేష్ దేవరపల్లి మధుసూదన్ రెడ్డి గందు కృష్ణారెడ్డి ,గుర్రం జగ్గయ్య నాయుడు, ఆరోన్, యనమల ప్రసాద్, పరుసు మాల్యాద్రి, వట్టికాల బాలయ్య, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ పాలక వర్గ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్‌గా చందోలు సతీష్‌కుమార్, పాలకవర్గ సభ్యులుగా టిరవి కుమార్ ఎస్.రాధిక, పి.శ్రీకాంత్, కె.సునీత, పి.ప్రశాంతి, పి.రజిని కుమార్, ఎం.లక్ష్మీ చంద్రశేఖర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఆగ్రో డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేములపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-జలదంకి : చల్ల వెంకీ మండలంలోని వేములపాడు గ్రామ సచివాలయ పరిధిలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికివైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. సర్పంచ్ బోడిమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, ఎవరికైనా పథకాలు అందాల్సి ఉందా అంటూ అడిగి తెలుసుకుంటూ గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ బాబు, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, రావి ప్రసాద్ నాయుడు, మండల కన్వీనర్ పాలవల్లి మాల కొండారెడ్డి, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఏపీఓ శ్రీధర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ సతీష్ బాబు, పిఆర్ ఏ ఈ వై వాణి, మండల వ్యవసాయ అధికారిని శైలజ, సచివాలయ సిబ్బంది, పలువురు నేతలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఆంజనేయులు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షులుగా మద్దాలి ఆంజనేయులు నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఫోటోగ్రాఫర్ ఎదుర్కొంటున్న సమస్యలు తదితర విషయాలపై తాను అందరికీ సహాయకారిగా ఉంటారని తనపై ఉంచిన బాధ్యతను మరింత మెరుగుపరిచి యూనియన్ ప్రతిష్టతకు దోహదపడతారని ఈ సందర్భంగా తెలిపారు.

వార్డులో "బాబుతో నేను"

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం శనివారం పట్టణంలోని 13వ వార్డు బృందావనం కాలనీ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు "బాబుతో నేను" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వీధులలోని ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. 21వ వార్డు శాంతినగర్ ప్రాంతంలో, 24వ వార్డు కచ్చేరిమిట్ట ప్రాంతంలో, 12వ వార్డు ఆర్టీసీ బస్టాండు సమీప ప్రాంతాలలో, 2వ వార్డు గాయత్రి నగర్ సమీప ప్రాంతా లలో, 28వ వార్డు చేపల మార్కెట్, 30వ వార్డు రైతు బజార్ (కూరగాయల మార్కెట్) నందు కరపత్రాలను పంపిణీ చేస్తూ, ద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలియజేయాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని 12, 13 వార్డులకు సంబంధించి సాయిబాబా మందిరం సమీపంలోని మునిసిపల్ పాఠశాల ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జ్ చేవూరు కిరణ్, పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, అమర వేదగిరి సుబ్బారాయుడు గుప్తా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బకాయిలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకా యిలను తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలని కోరుతూ, రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయి శ్రీనివాస్, ఏ.ఏడుకొండలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు, జీవిత బీమా, పిఎఫ్, డి ఎ, 11వ పిఆర్సి బకాయిలను ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిలింగ్ సమావేశంలో అనేకమార్లు సమస్యపై వారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ శూన్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పిల్లల చదువుల కోసం, పిల్లల వివాహాల కోసం, ఖర్చులకోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష 70 వేల మంది ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.అశోక్ బాబు, కె. నరసింహం, పి. కృష్ణయ్య, పి.సుమన్, ఎన్.మనోజ్ కుమార్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.